# తెలంగాణ లెజెండ్

THE VOICE OF THE TELANGANA

తెలుగు దినపత్రిక

(ది వాయిస్ ఆఫ్ ది తెలంగాణ)....

మహబూబ్‌నగర్ | 31-08-2025 | సంపుటి: 08 సంచిక: 197 | పేజీలు: 2 | వెల: రూ. 2/-




## గ్రామాభివృద్ధిపై మమకారం.. బసిరెడ్డి నరేందర్ రెడ్డి ఉపకారం

- కంసాన్పల్లి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు శ్రీకారం
- మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి కృషిని కొనియాడిన డిసిపి రాజేష్
- సుమారు మూడున్నర లక్షల విలువ చేసే సీసీ కెమెరాల ఏర్పాటు




**షాద్ నగర్ తెలంగాణ లెజెండ్ ప్రతినిధి :**

తన స్వగ్రామమైన కంసాన్పల్లి గ్రామం పై ఉన్న మామకరంతో గ్రామ సంపూర్ణ అభివృద్ధికి తన శాయశక్తుల కృషి చేస్తూ గ్రామస్తుల చేత ప్రజల చేత శభాష్ అనిపించుకుంటూ గ్రామాన్ని సురక్షిత విలేజ్ గా తీర్చిదిద్దేందుకు మరో ముందడుగు వేశారు ఫరూక్నగర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ బసిరెడ్డి నరేందర్ రెడ్డి. తన సొంత నిధులైన మూడు లక్షల 50 వేల వరకు విలువచేసే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించి ప్రజాసేవలో తగ్గేదిలే అన్న విధంగా దూసుకెళ్తున్నారు. శనివారం ఈ మేరకు ఫరక్ నగర్ మండలం కంసాన్పల్లి గ్రామంలో సుమారు మూడున్నర లక్షలకు పైగా విలువచేసే మొత్తం 32 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిపి రాజేష్, షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్, రూరల్ సీఐ నర్సయ్య ఇతర పోలీసు సిబ్బంది హాజరైనరు. అధికారం లేకపోయినా గ్రామం మీద మమకారంతో ఎంతటి అభివృద్ధికైనా వెనకాడకుండా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తూ గ్రామాన్ని షాద్నగర్ నియోజకవర్గంలో ఆదర్శంగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. కంసాన్పల్లి గ్రామంలో ఇకపై ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అక్రమాలు దోపిడీలని అరికట్టే విధంగా పోలీసు వాళ్లకు సహకరిస్తూ తన సొంత నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించిన నరేందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ, సిఐ విజయ్, రూరల్ సీఐ నర్సయ్య, ఎస్సై శరత్ , పెద్దలు శేఖర్, రాములు నాయక్, వహాబ్, వార్డు మెంబర్లు బాలవర్ధన్ రెడ్డి, చింతకింది నర్సింలు, వెంకటయ్య, యాదయ్య , తుపాకుల తిరుపతయ్య, కాకరజాల మల్లేష్, బాల్రాజ్, రామకృష్ణారెడ్డి, ప్రవీణ్, ప్రశాంత్ రెడ్డి, తోట రమేష్, రామస్వామి, విజయ్, అజయ్, సాయి, చెన్నయ్య, కారోబార్ నరసింహులు, కాకజాల కృష్ణయ్య, జి నర్సింలు, బి రాజు, ఆవ వెంకటేష్, యాదయ్య, అంజయ్య, చంద్రశేఖర్, నర్సింలు గౌడ్, ఎం చెన్నయ్య, బైండ్ల శివ, మిద్దె కృష్ణయ్య, జి రాజు, ఏ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలి

- షాద్ నగర్ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పి. వెంకట్ రాంరెడ్డి
- రాష్ట్ర అధ్యక్షుడు కే విద్యాసాగర్ ను కలుసుకున్న ఉద్యమకారులు
- భవిష్యత్ కార్యాచరణ కోసం చర్చలు



**షాద్ నగర్ తెలంగాణ లెజెండ్ ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలనే నిర్ణయాన్ని అమలుపరచే విధంగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం కృషిచేయాల్సిన దిశగా అవసరం ఎంతైనా ఉందని షాద్ నగర్ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు పి. వెంకట్ రాంరెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ లోని తెలంగాణ ఉద్యమకాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే విద్యాసాగర్ ను ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై చర్చించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో అధ్యక్షులు పి వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని, ఉద్యమకారులు స్వరాష్ట్రం కోసం తమ జీవితాలను, సమయాన్ని, ప్రాణాలను పణంగా పెట్టి తెలంగాణ సాధించారని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కారించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైన ఉద్యమకారుల చైతన్యానికి ఉద్యమకారుల సంక్షేమ సంఘం శ్రీకారం చుట్టిందని ప్రభుత్వపరంగా ఆయా సమస్యలకు పరిష్కారం సాధించుకునేందుకు పెద్ద ఎత్తున కృషిచేయాల్సిన అవసరం ఉందన్న విషయాలను చర్చలో పెట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యమకారులకు తీవ్రమైన నిర్లక్ష్యం జరిగిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వమే ఉద్యమకారులను ఆదుకుంటుందన్న ధీమాను వ్యక్తం చేశారు.

## కాళేశ్వరం కమిషన్ నివేదికపై నేడే అసెంబ్లీలో చర్చ




**మంత్రి శ్రీధర్‌బాబు**

హైదరాబాద్: అసెంబ్లీ సమావేశాలు ఎన్నిరోజులు నిర్వహించాలనే దానిపై రేపు నిర్ణయం తీసుకుంటామని తెలంగాణ శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. శాసనసభ వ్యవహారాల కమిటీ (బీఏసీ) సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఆదివారం సభలో చర్చ జరుగుతుందన్నారు. "బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆదివారం సభలో పెడతాం. కాళేశ్వరంపై సభలో భారత రాష్ట్రసమితి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు స్పీకరే నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. అన్ని అంశాలపై చర్చ చేయాలంటే.. నాలుగైదు రోజుల తర్వాత సభ నడుపుతాం. గణేష్ నిమజ్జనం, వరదల దృష్ట్యా సభను వాయిదా వేయాలి" అని శ్రీధర్‌బాబు తెలిపారు.

**బీఏసీ నుంచి భారత రాష్ట్రసమితి వాకౌట్**

బీఏసీ సమావేశం నుంచి భారత రాష్ట్ర సమితి వాకౌట్ చేసింది. ఎరువుల కొరత, వరదలు, రైతుల సమస్యలపై రేపు చర్చ జరగాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేశారు. స్పష్టమైన హామీ రాకపోవడంతో బీఏసీ నుంచి ఆ పార్టీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు.

## కాళేశ్వరం కమిషన్ నివేదికపై మరోసారి హైకోర్టును ఆశ్రయించిన హరీశ్‌రావు

హైదరాబాద్: మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. కాళేశ్వరం కమిషన్ నివేదికను సస్పెండ్ చేయాలని మధ్యంతర పిటిషన్ దాఖలు చేశారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ నివేదికను ప్రవేశపెట్టకుండా చూడాలన్నారు. ఈ పిటిషన్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉంది. కాళేశ్వరం కమిషన్ నివేదికను కొట్టివేయాలని గతంలోనూ కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్లు దాఖలు చేశారు. పిటిషన్ల ఆధారంగా గతంలో విచారణ చేపట్టిన హైకోర్టు.. నోటీసులు జారీ చేసి వాయిదా వేసింది. అక్టోబర్ ఈ పిటిషన్లపై తదుపరి విచారణ చేపట్టనుంది.

**అధికార పక్షం భయపడుతున్నట్లే: హరీశ్‌రావు**

తప్పులు చేశారో.. లేదో తేల్చాల్సింది మంత్రులు, కాంగ్రెస్ పార్టీ కాదని హరీశ్‌రావు అన్నారు. అది తేల్చాల్సింది కోర్టులు, ప్రజలు అని పేర్కొన్నారు. కాళేశ్వరంపై పీపీటీకి అవకాశం ఇవ్వట్లేదంటే.. అధికార పక్షం భయపడుతున్నట్లే అని పేర్కొన్నారు. వాస్తవాలు వినడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని విమర్శించారు.

## గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా కోదండరామ్, అజారుద్దీన్

**కేబినెట్ నిర్ణయం**

హైదరాబాద్: తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీన్‌ను ఎంపిక చేయాలని కేబినెట్ నిర్ణయించింది. గతంలో సిఫార్సు చేసిన అమేర్ అలీఖాన్ స్థానంలో అజారుద్దీన్‌కు చోటు లభించింది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈమేరకు కేబినెట్‌లో తీర్మానించి గవర్నర్‌కు పంపింది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు ఎదురు చూస్తున్న అజారుద్దీన్‌ను అనూహ్యంగా ప్రభుత్వం.. ఎమ్మెల్సీగా ఎంపిక చేసింది.





## లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి బాగుంది

- మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులుపై ప్రశంసలు కురిపించిన ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ సోమిరెడ్డి నరేందర్ రెడ్డి
- తనవంతుగా లక్ష ఒకవంద ఇరవై ఒక్క రూపాయల విరాళాన్ని అందజేసిన నరేందర్ రెడ్డి
- సన్మానించిన మాజీ ఎమ్మెల్యే, ఆలయ అర్చకులు

**షాద్ నగర్ తెలంగాణ లెజెండ్ ప్రతినిధి :**

షాద్నగర్ నియోజకవర్గం లోని జానంపేట శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి బాగుందని, షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు కృషి అమోఘమని ప్రముఖ సామాజికవేత్త, ఎంఎన్ఆర్ సంస్థల అధినేత డాక్టర్ సోమిరెడ్డి నరేందర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆలయ పునరుద్ధరణలో భాగంగా బక్కని నరసింహులు పిలుపుమేరకు తనవంతుగా లక్ష ఒకవంద ఇరవై ఒక్క రూపాయల విరాళాన్ని అందజేసినట్లు నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు తో కలిసి జానంపేట శ్రీ లక్ష్మి వెంకటేశ్వర దేవాలయాన్ని సందర్శించుకున్నారు. ఆలయంలో గత కొన్ని రోజులుగా మహా



కుంభాభిషేకం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను సోమిరెడ్డి నరేందర్ రెడ్డి వీక్షించారు. మాజీ ఎమ్మెల్యే బక్కనీ నరసింహులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలకు హాజరైన వేల వేద పండితులతో సోమిరెడ్డి నరేందర్ రెడ్డికి ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ప్రాముఖ్యత అభివృద్ధి ఎంతో గొప్పగా జరుగుతుందని సోమిరెడ్డి నరేందర్ రెడ్డి అభినందించారు.

# పేద విద్యార్థుల చదువు దూరం చేసే కుట్ర

- ఇక్కడ నుండి తరలిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది
- ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ స్పష్టం.

**షాద్ నగర్ తెలంగాణ లెజెండ్ ప్రతినిధి :**

కొన్ని చిన్న చిన్న సాకులు చూపిస్తూ కొందుర్గు మండల కేంద్రంలో ఉన్న గురుకుల బాలుర పాఠశాలను తరలించే కుట్రను మానుకోవాలని ప్రజాసంఘాలు గళమెత్తాయి. కొందుర్గు మండల కేంద్రంలో రోడ్డుకు అడ్డంగా బేటాయించి ఇక్కడ నుండి తరలించవద్దని నిరసన తెలిపారు.ఇప్పటికే విద్యలో చాలా వెనుకబడిపోయిందని, ఇక్కడి నుండి తమ ప్రాంతాలకు కాకుండా వేరే ప్రాంతాలకు తరలిస్తే పేద విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటారని విద్యార్థి సంఘాలు ఆందోళన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమంతో ట్రాఫిక్ సమస్య తలెత్తడంతో పోలీసులు జోక్యం చేసుకొని నిరసన కార్యక్రమాన్ని అడ్డుకున్నారు.

ప్రజాసంఘాల నాయకులు, విద్యాసంస్థల పట్ల ఆసక్తి కలిగిన స్థానికులు మాట్లాడుతూ ...స్వార్థపరులు సృష్టించిన చిన్న చిన్న సమస్యలను బూచిగా చూపించి గురుకుల బాలుర పాఠశాలను తరలించే ప్రయత్నం జరుగుతోంది. ఇది పేద విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు.



విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్ళాల్సిన పరిస్థితి ఏర్పడితే వారి చదువుపై ప్రభావం పడుతుందని, బలహీన వర్గాల పిల్లలకు ఇది తీవ్ర అన్యాయం అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యం విద్యను అందరికీ చేరవేయడం.కానీ ఇక్కడ జరుగుతున్న ప్రయత్నాలు ఆ లక్ష్యానికి విరుద్ధంగా ఉన్నాయి. ఉన్న సౌకర్యాలను మరింత అభివృద్ధి పరచాలి కానీ పాఠశాలను తరలించడం అనవసరమని స్పష్టం చేశారు.

ఈ నేపథ్యంలో ప్రజాసంఘాల ఐక్యత ఆధ్వర్యంలో రేపు కొందుర్గు మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పాఠశాలను తరలించే కుట్రను తక్షణమే విరమించుకోవాలని, లేకపోతే ప్రజలు తీవ్ర ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాశ్ నాయక్ మాట్లాడుతూ....గురుకుల బాలుర పాఠశాలను ఇక్కడి నుండి తరలిస్తే తీవ్ర పరిణామాలు తప్పవు. ఈ ప్రాంతం ముందే వెనుకబడింది. విద్యా వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అధికారులే, విద్యను దూరప్రాంతాలకు తరలించడం ద్వారా ప్రజలను ఇబ్బందులకు గురి చేయకూడదని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల ఆకాంక్షలు, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని గురుకుల బాలుర పాఠశాలను మండల కేంద్రంలోనే కొనసాగించాలంటూ ఏకగ్రీవంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శన్, నిరటి రాజు , శివ మణికంఠ, సంతోష్, ఫయాజ్, సంతోష్ నాయక్, రమేష్ శంకర్, గణేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు,

# ఓటర్ లిస్టులో పేరు వెరిఫికేషన్ చేసుకోండి

## మాజీ సర్పంచ్ రాములు నాయక్ పిలుపు



**జడ్చర్ల తెలంగాణ లెజెండ్ ప్రతినిధి :**

ఓటర్ లిస్టులో తమ పేరు ఉందో లేదో గ్రామపంచాయతీ వద్ద చెక్ చేసుకోవాలని దేవుని గుట్ట తండా గ్రామం మాజీ సర్పంచ్ రాములు నాయక్ పిలుపునిచ్చారు. జడ్చర్ల మండలం దేవుని గుట్ట తండా లో ఓటర్ లిస్టు వెరిఫికేషన్ గ్రామ మాజీ సర్పంచ్ రాములు ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రెటరీ ఉదయ్, బి ఎల్ ఓ జ్యోతి తదితరులు ఓటర్ లిస్టును అతికించారు. గ్రామస్తులకు ఏమైనా సందేహం సందేహాలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని, తమ దృష్టికి తెస్తే నివృత్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కిషన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# పాదయాత్ర చేస్తున్న అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసిన ఆవుల నరేందర్

## ఆశీర్వదించి అభినందించిన అయ్యప్ప స్వాములు

**బాలానగర్ తెలంగాణ లెజెండ్ ప్రతినిధి :**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నుండి ఈనెల 20వ తేదీన 36 మంది అయ్యప్ప స్వామి మాలదారులు రాజ్ గురుస్వామి ఆధ్వర్యంలో పాదయాత్రగా బయలుదేరడం జరిగింది. శనివారం బాలనగర్ మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఉడిత్యాల ఆవుల నరేందర్ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని మాజీ వైస్ ఎంపీపీ వెంకటాచారి కార్యాలయంలో ఏర్పాటు చేశారు. పూజా కార్యక్రమంలో నిర్వహించి అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన నరేందర్ ను అయ్యప్ప స్వాములు ఆశీర్వదించి అభినందనలు తెలిపారు. ఇదే గురు స్వామి ఆధ్వరంలో కాశి వరకు పాదయాత్ర చేయడం జరిగిందని ఇది మూడోసారి పాదయాత్ర చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్ రెడ్డి, శివానందరెడ్డి, ఉదిత్యాల



మల్లేష్, లింగం యాదవ్, భాస్కర్, సంతోష్ నాయక్, టిల్లు యాదవ్, శివ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంను కలిసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి మనోహర్ రెడ్డిల వినతిపత్రం

**షాద్ నగర్ తెలంగాణ లెజెండ్ ప్రతినిధి :**

షాద్ నగర్ నియోజకవర్గంతో పాటు పరిగి, తాండూరు నియోజకవర్గాల్లో అవసరమైన అభివృద్ధి వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తాండూర్ పరిగి షాద్ నగర్ ఎమ్మెల్యేలు కలిసి ఆయా నియోజకవర్గాల్లో అభివృద్ధికి సంబంధించిన వ్యవహారాలను వినతిపత్రం ద్వారా అందజేశారు.

తాండూర్, పరిగి, షాద్ నగర్ నియోజకవర్గాలకు సంబందించిన రహదారులు మరియు పలు అభివృద్ధి పనుల గూర్చి సహచర ఎమ్మెల్యేలు రాంమోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డితో కలిసి అసెంబ్లీ ఆవరణలో ముఖ్యమంత్రి



ఎనుముల రేవంత్ రెడ్డికీ వినతిపత్రం అందజేసినట్టు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పదించడంతో ముఖ్యమంత్రికి ధన్యవాదములు తెలియజేసినట్టు పేర్కొన్నారు.

# వినాయక మండపాలలో పూజా, అన్నదాన కార్యక్రమాలు



- పాల్గొన్న ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి
- హాజరైన హాజరైన అందే బాబయ్య మాజీ కౌన్సిలర్ లు, నాయకులు

**షాద్ నగర్ తెలంగాణ లెజెండ్ ప్రతినిధి :**

షాద్ నగర్ పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలోని ముదిరాజ్ కాలనీ,విద్యుత్ కాలని,ఏ.బి విల్లాస్,ఆనంద్ కాలనీ,సిండికేట్ కాలనీ ఆర్టీసీ కాలనీ,తిరుమల కాలనీలలో వినాయక మండపాలలో జరిగిన పూజా మరియు అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, బీజేపీ అందే బాబయ్య,మాజీ కౌన్సిలర్ లు కానుగ అనంతయ్య,బిఎస్ సుధీర్,ఈశ్వర్ రాజు,మాజీ ఎంపిటిసిలు అశోక్ రెడ్డి,రాధ క్రిష్ణ,బీఆర్ఎస్ నాయకులు నాయకులు,కిరణ్,శేఖర్ రెడ్డి,శ్రీనివాసరెడ్డి,లక్ష్మయ్య,దినేష్ సాగర్,చేరుకు శివ,శివ చారి,కోరే రాజు, సంతోష్, గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్తుల తాగునీటి సమస్యను తీర్చడం సంతోషంగా ఉంది



- మాజీ వైస్ ఎంపీపీ నేనావత్ లింగు నాయక్
- నేరళ్లపల్లి గ్రామంలో బోరు వేయించిన లింగు నాయక్
- లింగు నాయక్ ను అభినందించిన గ్రామస్తులు

**బాలానగర్ తెలంగాణ లెజెండ్ ప్రతినిధి :**

గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలో తాగునీటి ఎద్దడి నివారణకు తనవంతు కృషిగా గ్రామంలో బోరు వేయించడం జరిగిందని బాలనగర్ మండల మాజీ వైసీపీ నేనావత్ లింగు నాయక్ తెలిపారు. శనివారం ఈ మేరకు బాలనగర్ మండల పరిధిలోని నేరళ్లపల్లి గ్రామంలో తన సొంత నిధులతో బోరు మోటార్ వేయించినట్లు పేర్కొన్నారు. గ్రామాలలో ప్రాథమిక అవసరమైన తాగునీటి సమస్యతో పాటు ఇతర సమస్యలను తన శక్తి మేరా పరిష్కరించడానికి కృషి చేస్తున్నానని, అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజాసేవలో ముందుంటానని తెలిపారు. ముఖ్యంగా గ్రామంలోని ఆడపడుచుల తాగునీటి కష్టాల అవస్థలు తీర్చేందుకు ఈ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని వెల్లడించారు. గ్రామ అభివృద్ధి కోసం దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నానని, గ్రామస్తుల సహాయ సహకారులతో మరిన్ని కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. తన సొంత ఖర్చుతో నేరెళ్లపల్లి గ్రామ ప్రజల త్రాగునీటి కష్టాలు తీర్చిన బాలానగర్ మండల వైస్ ఎంపీపీ నేరెళ్లపల్లి మాజీ ఎంపిటిసి లింగు నాయక్ ను స్థానిక మహిళలు, యువకులు, పుర ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు.


# నేడు శ్రీ లక్ష్మీ బాలాజీ టౌన్ షిప్ ప్రారంభం

- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్
- విశిష్ట అతిథిగా సినిమా నటి "రాశి" రాక

**షాద్ నగర్ తెలంగాణ లెజెండ్ ప్రతినిధి :**

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలోని అభివృద్ధి చెందుతున్న షాద్ నగర్ పట్టణంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించబోతున్న "శ్రీ లక్ష్మీ బాలాజీ టౌన్‌షిప్" వెంచర్ రేపు ఆదివారం ప్రారంభం కానుంది. ఈ టౌన్‌షిప్ లో డిటిసిపి మరియు రేరా అప్రూవల్ తో పాటు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అన్ని ఆధునిక సౌకర్యాలతో రూపొందించబడిందనీ వెంచర్ నిర్వాహకులు పేర్కొన్నారు.

ప్రాజెక్ట్‌లో విస్తృతమైన రోడ్లు, డ్రైనేజ్ సిస్టమ్, పార్కులు, అవెన్యూ ప్లాంటేషన్, క్లబ్ హౌస్, చిల్డ్రన్స్ ప్లే ఏరియా వంటి సౌకర్యాలు అందుబాటులో ఉండనున్నాయనీ, ప్రాజెక్ట్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాశ్ గౌడ్ మరియు ప్రముఖ సినీ నటి రాశి హాజరై ఈ కార్యక్రమాన్ని శోభాయమానంగా చేయనున్నారనీ వారు పేర్కొన్నారు. "షాద్ నగర్ టౌన్ లో రియల్ ఎస్టేట్ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. భవిష్యత్తులో మంచి రాబడి ఆశించే పెట్టుబడిదారులకు ఇది ఒక అద్భుతమైన అవకాశం" అని కంపెనీ ప్రతినిధులు మీడియాకు తెలిపారు.



For more information contact us: +91 99892 56633